కోదాడ : తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

నేరేడుచర్ల : పోలీసుల అదుపులో బీఆర్ఎస్ నాయకులు

మేళ్లచెర్వు : అరెస్టయిన బీఆర్ఎస్ శ్రేణులు

చిలుకూరు : పోలీస్‌స్టేషన్ ఎదుట నినదిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నడిగూడెం : బీఆర్ఎస్ నాయకుల నినాదాలు

మఠంపల్లి పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

పాలకవీడులో గురువారం రాత్రే బీఆర్ఎస్ నాయకులను అందుపులోకి తీసుకున్న దృశ్యం

చింతలపాలెంలో..

మునగాల : బీఆర్ఎస్ నాయకులను స్టేషన్ తరలించిన పోలీసులు

హుజూర్‌నగర్‌లో బీఆర్ఎస్ నాయకుల అరెస్టు

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

నేరేడుచర్ల, సెప్టెంబర్ 13 : హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరెస్ట్‌ను నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు హైదరాబాద్‌కు తరలి రావాలని మాజీ మంత్రి హరీశ్‌రావు ఇచ్చిన పిలుపు మేరకు తరలి వెళ్లకుండా నేరేడుచర్ల పోలీసులు బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేశారు. అనంతరం ఊరు దాటి వెళ్లొద్దంటూ రాతపూర్వక పూచికత్తుపై విడిచిపెట్టారు. అరెస్టయిన వారిలో జింకల భాస్కర్, ఇంజమూరి రాజేశ్, చిట్యాల శ్రీను, రియాజ్, సామేలు ఉన్నారు.

ప్రశ్నించే గొంతును నొక్కేస్తున్న ప్రభుత్వం : నయీమ్

● కోదాడ : ప్రశ్నించే గొంతులను రాష్ట్ర ప్రభుత్వం నొక్కేస్తుందని, అందులో భాగంగానే అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ పట్టణాధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కే నయీమ్, గట్ల కోటేశ్వర్‌రావు అన్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై దాడిని నిరసిస్తూ శుక్రవారం తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు.కార్యక్రమంలో నాయకులు సుందర్‌రావు, ఇమ్రాన్, పిట్టల భాగ్యమ్మ, అబ్బు ఆరిఫ్, దొంగల శ్రీను, అభిదర్, నిస్సార్, వెంకట్ పాల్గొన్నారు.

● మేళ్లచెర్వు : మండలంలో గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు 11 మంది బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.

● తిరుమలగిరి : మండల బీఆర్ఎస్ నాయకులను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. వారిలో పార్టీ మండలాధ్యక్షుడు రఘునందన్ రెడ్డి, మాజీ ఎంపీపీ సతీశ్‌కుమార్, దూపటి రవీందర్, యాకూబ్ నాయక్, సురేందర్, కారుపోతుల నరేశ్, నాని, శ్రీధర్, రాజు, లింగయ్య, రమేశ్, వెంకన్న పాల్గొన్నారు.

● చిలుకూరు : మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అక్కినపల్లి జానకీ రామాచారి, నాయకులను పోలీసులు అరెస్టు చేసి వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడి హేయం : నర్సిరెడ్డి

● నడిగూడెం : పాడి కౌశిక్‌రెడ్డిపై కాంగ్రెస్ గూండాల దాడి హేయమైన చర్య అని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి అన్నారు. మండల బీఆర్ఎస్ నాయకులను గురువారం రాత్రి ముందస్తు అరెస్టు చేయడాన్ని శుక్రవారం ఆయన ఖండించారు. కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు దాసరి శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్, శ్రీను, చంద్రయ్య, వీరబాబు, వీరస్వామి, నాగేశ్వర్ రావు, వెంకటేశ్వర్లు, వీరబాబు, ఈదయ్య, శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

● మఠంపల్లి : మండలంలోని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, కోటానాయక్, కార్యకర్తలను అరెస్టు చేశారు.

● పాలకవీడు : మండలంలో బీఆర్ఎస్ నాయకులు మందనాగయ్య, జాన్‌రెడ్డి అచ్చయ్య, వెంకన్న, హనుమంతు, సిద్ధు నాగేశ్వర్‌రావు, నరేశ్‌ను అరెస్టు చేశారు. వీరి అక్రమ అరెస్ట్‌ను బీఆర్ఎస్ యూత్ నాయకుడు పెరుమాళ్ల సతీశ్ ఖండించారు.

హరీశ్‌రావు ఇన్‌స్టాలో మండల నాయకుల అరెస్ట్ ఫొటో

గురువారం అర్ధరాత్రి పాలకవీడు మండల బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్టు చేయగా ఆ ఫొటోను మాజీ మంత్రి హరీశ్‌రావు ఆయన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో పోస్ట్ చేశారు. దీంతో అది కాస్తా వైరల్ అయ్యింది.

● గరిడేపల్లి : మండల కేంద్రంలో గురువారం అర్ధరాత్రి 11.30 నిమిషాలకు బీఆర్ఎస్ నాయకులు మాశెట్టి శ్రీహరి, గ్రామశాఖ అధ్యక్షుడు ప్రధాని సైదులు, రాజ్ మహ్మద్, బండ్ల గోపాల్, పెండెం సుందరయ్య, రేవూరి వీరాస్వామి, దస్తగిరిని అరెస్టు చేశారు.

అరెస్టులు సరికావు : సత్యనారాయణరెడ్డి

● చింతలపాలెం : బీఆర్ఎస్ నాయకుల ముందుస్తు అరెస్టులు సరికావని మండలాధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో గురువారం అర్ధరాత్రి ఆయన మాట్లాడారు. అరెస్టు అయిన వారిలో వెంకట్‌రెడ్డి, రామకోటిరెడ్డి, మైబెల్లి, వెంకటరంగారెడ్డి, శేషు, ఉన్నారు.

ప్రజాపాలన ముసుగులో సీఎం రేవంత్ నియంత పాలన : సైదులు

● మోతె : ప్రజా పాలన ముసుగులో సీఎం రేవంత్‌రెడ్డి నియంతలా పాలిస్తున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శీలం సైదులు అన్నారు. మండల పోలీస్ స్టేషన్‌లో ఆయన్ను అరెస్టు చేసిన సందర్భంగా మాట్లాడారు. ఆయన వెంట పార్టీ ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు జిల్లేపల్లి ముత్తయ్య, నకిరేకల్ మల్లయ్య, ఆరే జాన్‌రెడ్డి, బొల్లం వెంకన్న, ఇండ్ల వెంకటేశం, బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు బొర సతీశ్ ఉన్నారు.

● అనంతగిరి : మండలంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నల్లా భూపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్‌నాయక్, నాయకులు అప్జల్, వీరయ్య, వెంకటేశ్వర్లు, సైదా, పుల్లయ్యగౌడ్, బోసు, పూర్ణచందర్ రావు, చార్లెస్, సైదులు, శ్రీను, ధన్వంతరెడ్డి, సుధాకర్ తదితరులున్నారు.

● సూర్యాపేట రూరల్ : మండల పరిధిలో బీఆర్ఎస్ నాయకులు మామిడి కిరణ్, చింతలపాటి మధు, కిరణ్, సోమగాని వేణును అరెస్టు చేశారు.

ఎమ్మెల్యేపై దాడిని ఖండిస్తున్నాం : సీతయ్య

● తుంగతుర్తి : ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. వారిలో గుండగాని రాములు గౌడ్, తునికి సాయిలుగౌడ్, యాకునాయక్, గోపగాని వెంకన్న, ఉప్పుల నాగమల్లు, గోపగాని శ్రీను, బొంకూరి మధు, గోపి, సాయి, శ్రీను, రాజు, మహేశ్ ఉన్నారు.

● మద్దిరాల : బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్, పాతూరి లింగారెడ్డి, నాగెల్లి శ్రవణ్‌కుమార్, దామెర్ల వెంకన్న, భూసాని ఉమామహేశ్వర్, మారెల్లి యాకయ్య, మల్లాల నర్సయ్యను అరెస్టు చేశారు.

● అర్వపల్లి : మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, కడారి నరేశ్, బైరబోయిన పెద్దయ్య, రాజలింగం, ప్రభు, నాగరాజు, వెంకన్న, చంద్రయ్యను అరెస్టు చేశారు.

అనంతగిరి : పోలీసుల అదుపులో బీఆర్ఎస్ నాయకులు

సూర్యాపేట రూరల్ : అర్ధరాత్రి బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

తుంగతుర్తిలో..

మద్దిరాల : బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసి నిర్బంధించిన పోలీసులు

అర్వపల్లిలో అరెస్టయిన బీఆర్ఎస్ నాయకులు

చెరువుకు మరమ్మతులు చేయించాలి : ఎమ్మెల్యే

కొత్తచెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మద్దిరాల, సెప్టెంబర్ 13 : ఇటీవల వర్షాలకు మండలంలో దెబ్బతిన్న చెరువులు, కట్టలకు వెంటనే మరమ్మతులు చేయించాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల కేంద్రంలోని కొత్త చెరువు అలుగు, కట్టను శుక్రవారం పరిశీలించారు.

గణేశ్ పూజల్లో ఎమ్మెల్యే సామేల్

అర్వపల్లి : మండల కేంద్రంలో ఎమ్మెల్యే మందుల సామేల్ శుక్రవారం వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. రేఖ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో చైర్మన్ బోయిలపల్లి రేఖ అన్నదానం చేశారు. మహారాజు, సైదులు, భిక్షం, రేణుక, విద్యాసాగర్, కృష్ణమూర్తి ఉన్నారు.

నాణ్యమైన దూర విద్యే లక్ష్యం

● బీఆర్ఏఓయూ అడ్మిషన్స్ రాష్ట్ర చైర్మన్ ధర్మానాయక్

దూర విద్య కరపత్రాన్ని విడుదల చేస్తున్న ధర్మానాయక్

సూర్యాపేట అర్బన్, సెప్టెంబర్ 13 : ప్రతి ఒక్కరికి నాణ్యమైన దూర విద్యను అందించడమే బీఆర్ఏఓయూ లక్ష్యమని విశ్వ విద్యాలయ అడ్మిషన్స్ రాష్ట్ర చైర్మన్ ధర్మానాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్‌లో అడ్మిషన్ ప్రక్రియలో భాగంగా శుక్రవారం ఏర్పాటు చేసిన కౌన్సిలర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు సెప్టెంబర్ 30 వరకు డిగ్రీ, పిజీలో అడ్మిషన్ పొంద వచ్చునని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ రెడ్యా నాయక్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ సనీత, కందిబండ ఉపేందర్, ప్రసాద్, శాస్త్రి, కవిత, మధు, ఉపేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి నివాళి

తిరుమలగిరిలో ఏచూరి ఫ్లెక్సీకి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

నేరేడుచర్ల/నడిగూడెం/ తిరుమలగిరి/ పాలకవీడు/ గరిడేపల్లి/ మోతె/కోదాడ రూరల్ /చివ్వెంల/అర్వపల్లి, సెప్టెంబర్ 13 : భారత కమ్యూనిస్టు పార్టీ, అఖిల భారత జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో శుక్రవారం సీపీఎం నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఎం, సీపీఐ, టీడీపీ, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

డాక్యుమెంటు పోయినవి
నేను అనగా వేములు సత్యవతి W/o.రామచంద్రయ్య, నివాసం:H.No.5-35, షాబునగర్, మిర్యాలగూడ పట్టణ నివాసిని. దివ్యక్ష వాహనంపై వెళుతుండగా రిజిస్ట్రేషన్ లింక్ డాక్యుమెంట్ నెం.2179/2014 మిర్యాలగూడెం పట్టణము,బ్రాంచ్‌నెం.1(రామాటాకీస్) సమీప రెసిడెన్షియల్ ఏరియా, సర్వే నెం.7,విస్తీర్ణం 54.7 చ.గ.లు గల ఇంటి స్థల రిజిస్ట్రేషన్ లింక్ డాక్యుమెంట్ పోయినది.. దొరికిన వారు పైన తెలుపబడిన అడ్రస్‌కు తెలియచేయగలరు.
Cell :9160092605

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidney Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ

తాగొచ్చి గొడవ చేస్తున్నాడనే కుమారుడి హత్య

● వివరాలు వెల్లడించిన డీఎస్పీ రవి

రూరల్ సర్కిల్ కార్యాలయంలో కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రవి

సూర్యాపేట రూరల్, సెప్టెంబర్ 13 : తాగుడుకు బానిసై గ్రామస్తులు, కుటుంబ సభ్యులను వేధిస్తున్న కుమారుడిని తండ్రి కడతేర్చాడు. పట్టణ డీఎస్పీ రవి శుక్రవారం సూర్యాపేట రూరల్ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. ఆత్మకూర్ (ఎస్) మండలం బాపూజీ తండాకు చెందిన బాణోతు పంతులుకు ఒక కుమార్తె, ఇద్దరు కుమారులున్నారు. పంతులు పెద్ద కుమారుడు బాణోతు కిరణ్(37)ఎంఏ బీఈడీ చదువుకుని ఇంటి దగ్గర వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కిరణ్ మద్యానికి బానిసై మత్తులో కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో తరచూ గొడవలు పడేవాడు. ఇంట్లో నుంచి వెళ్లిపోవాలని తండ్రి పంతులుపై పలుమార్లు దాడి కూడా చేశాడు. ఈ నేపథ్యంలో ఈనెల 11న రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో పూటుగా మద్యం సేవించి వచ్చిన కిరణ్ తండ్రిని దూషిస్తూ కొట్టడం మొదలుపెట్టాడు. కుమారుడి వేధింపులకు విసిగి పోయిన తండ్రి పంతులు.. ఇంట్లో ఉన్న గొడ్డలి తీసుకొని దాడి చేయడంతో కిరణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. భార్య సౌందర్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని నిందితుడిని బాపూజీ తండాలో అతడి నివాసంలో గురువారం అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ సురేందర్‌రెడ్డి, ఎస్ఐ సైదులు, సిబ్బంది రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు వృత్తిని గౌరవించాలి : డీఎస్పీ

బొడ్రాయిబజార్ : ఆటో డ్రైవర్లు వృత్తిని గౌరవిస్తూ బాధ్యతగా ఉండి ప్రయాణీకుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని డీఎస్పీ రవి అన్నారు. స్థానిక పబ్లిక్‌క్లబ్ ఆడిటోరియంలో ఆటో డ్రైవర్లకు శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో ఆర్టీసీ డీఎం సురేందర్, సీఐ రాజశేఖర్, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం పాల్గొన్నారు.

ఘనంగా గణేశ్ నవరాత్రోత్సవాలు

సూర్యాపేట 23వ వార్డులో కింటన్నర లడ్డూలతో గుర్రంపై ఊరేగింపుగా పూజకు వెళ్తున్న దాతలు

మైహోం ఎస్టేట్స్‌లో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఎండీ కౌశిక్‌రావు, లక్ష్మీ నారాయణరెడ్డి

నేరేడుచర్ల, సెప్టెంబర్ 13 : పట్టణంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో తాసీల్దార్ సురగి సైదులు, రాఘవేంద్ర కాలనీలో మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేశ్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, కొణతం సత్యనారాయణ రెడ్డి, నాగండ్ల శ్రీధర్ ఉన్నారు.

చివ్వెంల : వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రావిచెట్టు సత్యం అన్నారు. మండల పరిధిలోని వట్టి ఖమ్మంపహాడ్‌లో ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహం వద్ద శుక్రవారం కుటుంబ సమేతంగా పూజల్లో పాల్గొని మాట్లాడారు.

తిరుమలగిరి : మండల కేంద్రంలో పాతబస్టాండ్ గణేశ్ కమిటీ ఆధ్వర్యంలో, తాటిపాముల గ్రామంలో ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం వేర్వేరుగా అన్నదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సతీశ్, మూల వెంకట్‌రెడ్డి, దూదిమెట్ల ప్రవీణ్ పాల్గొన్నారు.

పాలకవీడు : మండల కేంద్రంలో రామాలయం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహం వద్ద అన్నదానం చేశారు.

కోదాడ రూరల్ : పట్టణ పరిధిలోని గుడిబండ రోడ్డులో మైహోం ఎస్టేట్స్ కార్యాలయంలో ప్రతిష్ఠించిన గణేశ్ విగ్రహం వద్ద అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మైహోమ్ ఎస్టేట్స్ ఎండీ కౌశిక్‌రావు, ఎడమ కాల్వ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి., జూపల్లి భార్గవి, కంపెనీ ప్లాంట్ హెడ్ శ్రీనివాస్, జీఎం రాజశేఖర్, ట్రాన్స్‌పోర్టు జీఎం నరేందర్, లారీ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్‌రావు, కనగాల నాగేశ్వర్‌రావు, వంగవీటి రామారావు పాల్గొన్నారు. పొనుగోటి దయాకర్‌రావు, పృథ్వి రూ.40,116లకు లడ్డూను దక్కించుకున్నారు.

కింటన్నర లడ్డూ ఊరేగింపు

బొడ్రాయిబజార్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 23వ వార్డులో ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహం వద్ద విగ్రహదాత రెబల్ శ్రీనివాస్, లడ్డూ దాత వల్దాస్ సుధీర్ కింటన్నర లడ్డూలను గుర్రంపై ఊరేగించారు.

జాబితాలో అభ్యంతరాలుంటే తెలుపాలి : ఎంపీడీఓ

నేరేడుచర్ల, సెప్టెంబర్ 13 : ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలుంటే తెలుపాలని ఎంపీడీఓ సోమ సుందర్‌రెడ్డి అన్నారు. మండల వ్యాప్తంగా జాబితాను శుక్రవారం ఆయన విడుదల చేసి మాట్లాడారు. లిస్టును పరిశీలించి అభ్యంతరాలను ఈనెల 21 వరకు రాత పూర్వకంగా ఆయా గ్రామాల కార్యదర్శులకు అందించాలని సూచించారు. అభ్యంతరాలను పరిశీలించి ఈనెల 26న ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. అనంతరం తుది జాబితాను 28న విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు.

మద్దిరాల/ చింతలపాలెం/ మునగాల/ అర్వపల్లి : వార్డుల వారీగా ఓటర్ జాబితాను ఆయా మండలాల్లోని ఎంపీడీఓలు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో శుక్రవారం ప్రచురించారు.

మండల స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలి
–డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్

కోదాడ రూరల్, సెప్టెంబర్ 13 : ఈనెల 19 నుంచి 21 వరకు నిర్వహించే మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలను విజయవంతం చేయాలని డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. పట్టణ జడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం పీఈటీలతో ఆయన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ మండల క్రీడల కార్యదర్శి జి.కొండల్‌రావు, పీఈటీలు జి.రవి, పార్వతి, నీరజ, చాంప్లా శ్రీను, బాలు, కల్యాణ్ పాల్గొన్నారు.

తుంగతుర్తి తాసీల్దార్‌గా దయానందం

తుంగతుర్తి, సెప్టెంబర్ 13 : మండల నూతన తాసీల్దార్‌గా పి.దయానందం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

మఠంపల్లి ఎంపీడీఓగా శ్రీనివాస్

మఠంపల్లి, సెప్టెంబర్ 13 : మండల ఎంపీడీఓగా బాణాల శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇన్‌చార్జి ఎంపీడీఓగా పనిచేసిన హరిసింగ్ నేరేడుచర్లకు బదిలీ అయ్యారు.

పీఏసీఎస్ ఇన్‌చార్జి చైర్మన్‌గా పద్మావతి

చిలుకూరు, సెప్టెంబర్ 13: మండల ప్రాథమిక సహకార సంఘం ఇన్‌చార్జి చైర్మన్‌గా, వైస్ చైర్మన్ పద్మావతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సంఘం చైర్మన్ అలసకాని జనార్దన్ వ్యక్తిగత పనుల నిమిత్తం రెండు నెలలు అమెరికా పర్యటనకు వెళ్తుండగా ముందుగానే సంఘ సభ్యులతో అత్యవసర సమావేశం నిర్వహించి సభ్యులతో పద్మావతికి ఇన్‌చార్జి బాధ్యతలు ఇస్తూ తీర్మానం చేశారు.

ఆర్థికసాయం

గరిడేపల్లి, సెప్టెంబర్ 13 : మండలంలోని పొనుగోడు గ్రామంలో ఇటీవల మృతి చెందిన గ్రంథాలయం ఇన్‌చార్జి నందిపాటి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను అంబేద్కర్ కమిటీ శుక్రవారం పరామర్శించి, రూ.5వేలు నగదు, 50కేజీల బియ్యం అందించింది. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు నందిపాటి నరేశ్, ఉపాధ్యక్షుడు చిటికెల కిరణ్, లంకపల్లి రమేశ్, ఒగ్గు మహేశ్, చిలక మధు, కుదురు మహేశ్, ఇరుగు అనిల్, పంగ ముత్తయ్య, మట్టయ్య, రాజేశ్, రాజయ్య, వినోద్, సందీప్, పద్మ, శోభ, కలమ్మ తదితరులున్నారు.

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

● సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌కుమార్

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 12 : పట్టణ కోర్టులో ఈనెల 28వ తేదీన జరుగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. కోర్టులో న్యాయవాదులు, పోలీసు అధికారులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్‌రావు, నాగేశ్వర్‌రావు, సైదులు, హుజూర్‌నగర్, కోదాడ రూరల్ సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి

రాఘవాపురంలో పంటలను పరిశీలిస్తున్న గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్తలు

మోతె, సెప్టెంబర్ 13 : పంటల్లో యాజమాన్య పద్ధతులు పాటించాలని గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త ఎ.కిరణ్ అన్నారు. మండల పరిధిలోని రాఘవాపురం గ్రామంలో సాగవుతున్న పంటలను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త డి.ఆదర్శ్, యంగ్ ప్రొఫెషనల్ సంతోశ్, రైతులు, వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చర్యలు : ఏఈ

వివరాలు తెలుపుతున్న ఏఈ మహేంద్రనాథ్

నాగారం, సెప్టెంబర్ 13 : విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఏఈ మహేంద్ర నాథ్ అన్నారు. మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్యాపేట డివిజన్ విజిలెన్స్ టీమ్ ఆధ్వర్యంలో ఏడీఈలు, ఏఈలు సబ్ ఇంజినీర్లు 25మందితో 13బృందాలుగా ఏర్పడి నాగారం మండల కేంద్రంలో 650 కనెక్షన్‌లను తనిఖీ చేశారు. ఇందులో 54 కేసులు నమోదైనట్లు తెలిపారు. వ్యాపారస్తులు సకాలంలో బిల్లులు చెల్లించి సిబ్బందికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో విద్యుత్ లైన్ మెన్‌లు, అసిస్టెంట్ లైన్‌మెన్‌లు, సిబ్బంది ఉన్నారు.

నిమజ్జనం సజావుగా సాగాలి : తాసీల్దార్

నూతనకల్ : సమావేశంలో మాట్లాడుతున్న తాసీల్దార్ శ్రీనివాస్‌రావు

కోదాడ రూరల్/ మునగాల/ నూతనకల్/ నడిగూడెం/ తిరుమలగిరి సెప్టెంబర్ 13 : పట్టణంలో నిమజ్జనం సజావుగా సాగేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తాసీల్దార్ ఎండీ వాజిద్ అలీ అన్నారు. తాసీల్దార్ కార్యాలయంలో పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, విద్యుత్, సంబంధిత అధికారులతో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. అదేవిధంగా మునగాలలో తాసీల్దార్ ఆంజనేయులు హాజరై మాట్లాడారు. నూతనకల్ కార్యాలయంలో తాసీల్దార్ శ్రీనివాస్‌రావు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నడిగూడెం మ